



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

బుధవారం 7 జనవరి 2026 పేజీలు 8


# జంక్షన్ 'చట్రం'లో సామాన్యుడి ప్రాణం



వివరాలు 2లో

- మూడు పంచాయతీల నిర్లక్ష్యం.. రెండు జిల్లాల ఉదాసీనత
- ఆక్రమణల కోరల్లో ఫుట్‌పాత్‌లు.. అస్తవ్యస్తంగా ట్రాఫిక్ వ్యవస్థ
- బాపులపాడు, ఏపూరు, అప్పనవీడు అధికారుల మౌనంపై ప్రజాగ్రహం

# ప్రైవేటు ఉత్సవ కమిటీపై చర్యలకు శ్రీకారం

స్పందించిన దేవదాయ పోలీస్ శాఖ అధికారులు

వివరాలు 2లో





# రాష్ట్రంలో క్రికెట్‌ను మరింతగా అభివృద్ధి చేయటమే ఏసీఏ ధ్యేయం

- రూరల్ టాలెంట్ సెర్చ్ పేరుతో 82 రూరల్ నియోజకవర్గాల్లో కోచింగ్ క్యాంప్స్
- ఏసీఏ అధ్యక్షుడు,ఎంపీ కేశినేని శివనాథ్, సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు వెల్లడి
- ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం
- ప్రారంభించిన ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్
- స్పోర్ట్స్ సెంటర్‌గా మంగళగిరి క్రికెట్ స్టేడియం
- రాబోయే ఏపీఎల్ సీజన్‌లో వైజాగ్, మంగళగిరి, మూలపాడు, కడప స్టేడియాల్లో మ్యాచులు

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో వైజాగ్, మంగళగిరి, మూలపాడు, కడప క్రికెట్ స్టేడియాలను మ్యాచులు జరిగే విధంగా మౌలిక వసతుల కల్పనతో పాటు అభివృద్ధి చేయటమే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన ధ్యేయమని...ఆ విధంగా ముందుసాగుతున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.

2

## ఆవకాయ్ ఉత్సవాల్లో

# పర్యాటకులకే పెద్దపీట





**భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు**

**ప్రతి సెక్టార్‌కూ ప్రత్యేక అధికారుల బృందం**

**నిబద్ధతతో విధులు నిర్వర్తించి ఉత్సవాలను విజయవంతం చేద్దాం**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 6, మేజర్ న్యూస్ :** ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆవకాయ్.. సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవం జరగనుందని, ఈ ఉత్సవాల్లో పర్యాటకులకే పెద్దపీట ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, మిగతా 2లో...



# జంక్షన్ 'చట్రం'లో సామాన్యుడి ప్రాణం

**హనుమాన్ జంక్షన్, జనవరి 6, మేజర్ న్యూస్ :** రెండు జిల్లాల కూడలి, నిత్యం వేల వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే హనుమాన్ జంక్షన్ ఇప్పుడు సమస్యల నిలయంగా మారింది. ఇక్కడ సామాన్య పౌరుడి ప్రాణానికి రక్షణ కరువైంది. ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురికావడం, ట్రాఫిక్ నియంత్రణలో వైఫల్యాలు వెరసి జంక్షన్ అస్తవ్యస్తంగా తయారైంది. అధికారులు మౌనం వహించడం వెనుక మతలబు ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**మూడు పంచాయతీల పరిధి.. ఒక్కటైనా పట్టించుకోదు!**

హనుమాన్ జంక్షన్ సమస్య కేవలం ఒక్క పంచాయతీకి పరిమితం కాదు. బాపులపాడు పంచాయతీ పరిధిలో ప్రధాన ఆక్రమణలు ఉంటే, ఏలూరు రోడ్డు, నూజివీడు – గుడివాడ రోడ్ల అవతల ఉన్న ఏపూరు, అప్పనవీడు గ్రామ పంచాయతీల పరిధిలోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ఈ మూడు పంచాయతీల అధికారులు తమ పరిధిలోని రహదారుల ఆక్రమణలపై కనీస చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకరిపై ఒకరు బాధ్యతలు నెట్టుకుంటూ కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఫుట్‌పాత్‌లు మాయం.. రోడ్లపైనే మృత్యువుతో నడక**

హనుమాన్ జంక్షన్ ప్రధాన సెంటర్లో ఫుట్‌పాత్‌లు అసలు ఉన్నాయా లేదా అనే సందేహం కలుగుతోంది. వ్యాపార సంస్థలు తమ దుకాణాలను రోడ్డుపైకి విస్తరించడంతో పాదచారులకు నడవడానికి చోటు లేకుండా పోయింది. చివరకు వృద్ధులు, మహిళలు, పాఠశాల విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రోడ్డుపైనే వాహనాల మధ్య నడవాల్సి వస్తోంది. ఏపూరు, అప్పనవీడు గ్రామాల వైపు ఉన్న రహదారులపై కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

**పెదపాడు పోలీసుల నిర్లక్ష్యం.. జంక్షన్ పోలీసులపై ఒత్తిడి**

హనుమాన్ జంక్షన్ రెండు జిల్లాల (కృష్ణా, ఏలూరు) సరిహద్దులో ఉండటం సమస్యను మరింత జఠిలం చేస్తోంది. ఏలూరు జిల్లా పెదపాడు మండల పరిధిలోకి వచ్చే రోడ్లపై ట్రాఫిక్ సమస్య తలెత్తితే, అక్కడి పోలీసులు "మాకు సంబంధం లేదు" అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీనివల్ల మొత్తం భారం హనుమాన్ జంక్షన్ పోలీసులపై పడుతోంది. సిబ్బంది కొరతతో ఉన్న జంక్షన్ పోలీసులు ఈ అదనపు భారాన్ని మోయలేక సతమతమవుతున్నారు.

**అద్దెల సెగ.. రోడ్లే వ్యాపార స్థావరాలు**

స్థానిక షాపు యజమానులు అడ్డగోలుగా వసూలు చేస్తున్న అద్దెలు కూడా ఈ ఆక్రమణలకు ఒక కారణమని తెలుస్తోంది. వ్యాపారం లేకపోయినా అద్దెలు తగ్గించకపోవడంతో, వ్యాపారులు తమ ఉపాధి కోసం ఫుట్‌పాత్‌లపైనే స్టాళ్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. అయితే వ్యాపారుల ఇబ్బందులు ఎలా ఉన్నా, ప్రజల నడక దారులను మూసివేసి వ్యాపారాలు చేయడం ఎంతవరకు న్యాయమని స్థానికులు నిలదీస్తున్నారు.

**సంక్రాంతి ముప్పు.. జిల్లా యంత్రాంగం మేల్కొనేనా?**

మరో వారం రోజుల్లో సంక్రాంతి పండుగ రానుండటంతో రద్దీ భారీగా పెరగనుంది. ఇప్పటికే అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ వ్యవస్థ, పండుగ రద్దీని తట్టుకోవడం అసాధ్యమని కనిపిస్తోంది. కృష్ణా, ఏలూరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు తక్షణమే జోక్యం చేసుకోవాలి. బాపులపాడు, ఏపూరు, అప్పనవీడు పంచాయతీ అధికారులతో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆక్రమణలు తొలగించాలి. రేపు ఏదైనా ప్రాణనష్టం జరిగితే బాధ్యత వహించేది ఎవరని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

# రాష్ట్రంలో క్రికెట్‌ను మరింతగా అభివృద్ధి చేయటమే ఏసీఏ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

పటమట, ఎన్టీఆర్ సర్కిల్, కృష్ణవేణి స్కూల్ రోడ్ లో నూతన నిర్మించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం అత్యంత ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథి గా హాజరైన ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ ఏసీఏ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని సెక్రటరీ సానా సతీష్ బాబుతో కలిసి ప్రారంభించారు. అనంతరం సెక్రటరీ సానా సతీష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు, జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్, ట్రెజరర్ దండమూడి శ్రీనివాసరావు, కౌన్సిలర్ దంతు గౌరు విష్ణు తేజ లతో పాటు కలిసి ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఏసీఏ కు వైజాగ్ లో గేమ్ డెవలప్ మెంట్ కార్యాలయం, విజయవాడలో అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం వుంటుందని తెలిపారు. రెండు కార్యాలయాల ద్వారా ఏసీఏ కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు. ఈ ఏడాదిన్నర కాలంలో సెక్రటరీ సానా సతీష్ సహకారంతో బిసిసిఐ నుంచి రాష్ట్రంలో ఎప్పుడు రానీ విధంగా అంతర్జాతీయ మ్యాచులు రావటం జరిగిందన్నారు. గత పదేళ్ల కాలంలో వైజాగ్‌కు ఎన్ని అంతర్జాతీయ మ్యాచులు జరిగాయో...దానికి రెండింతలు మ్యాచులు ఈ ఏడాదిన్నర కాలంలో తీసుకురావటం జరిగిందన్నారు. ఏసీఏ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో క్రికెట్ గేమ్ డెవలప్ మెంట్ కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా వైజాగ్ క్రికెట్ స్టేడియంలో డ్రెస్సింగ్ రూమ్, రెస్ట్ రూమ్స్, బాక్స్ లు ఆధునీకరణ చేయటం జరిగిందన్నారు. మీడియా బాక్స్ ఆధునీకరణ పనులు కూడా నెల రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. బి గ్రౌండ్ ను కూడా ఎ గ్రౌండ్ కు సమానంగా తయారు చేయటం జరిగిందని, వైజాగ్ స్టేడియంలో ప్రేక్షకులు కూర్చునే కుర్చీలు మార్చనున్నట్లు తెలిపారు. విశాఖ స్టేడియానికి అన్ని వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. గత ఏడాది వుమెన్స్ వరల్డ్ కప్ ప్రిపరేషన్ మ్యాచులు ఇరవై రోజుల పాటు విశాఖ స్టేడియంలో జరిగాయని, ఆ సమయంలో మంత్రి నారా లోకేష్ ఇండియా వుమెన్స్ తో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకుని వారిని ఉత్తేపర్చారు. మంత్రి నారా లోకేష్ ఎంకరేజ్ చేసిన ఇండియా టీమ్ విశ్వవిజేతగా నిలవటం ఎంతో ఆనందం కలిగించిందన్నారు. ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా వైజాగ్ స్టేడియంలోనే ఇద్దరు మహిళల క్రికెటర్ల పేర్లు పెట్టడం జరిగిందని, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వుమెన్ క్రికెట్ అకాడమీ ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. మంగళగిరి క్రికెట్ స్టేడియాన్ని స్పోర్ట్స్ సెంటర్ గా తయారు చేసేందుకు టెండర్లు పిలవటం జరిగిందన్నారు. ఈ స్పోర్ట్స్ సెంటర్ కింద 50 రూమ్స్ నిర్మించి మ్యాచులు జరిగే విధంగా ఆదునీకరించి అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు తెలిపారు. బెంగుళూర్ లో బిసిసిఐ సెంట్రాఫ్ ఎక్సలెన్స్ ఏ విధంగా పెట్టిందో అదే విధంగా మూలపాడు స్టేడియం లో అకాడమీ ఫర్ క్రికెట్ ప్రారంభించబోతున్నట్లు వివరించారు. అక్కడ 50 రూమ్ లు నిర్మించి అక్కడే ప్లేయర్స్ శిక్షణ పొందే విధంగా స్టేడియాన్ని అభివృద్ధి చేసేందుకు..టెండర్లు పిలవటం జరిగిందన్నారు. కడప స్టేడియం లో క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించటానికి కావాల్సిన రూమ్ లు లేవని, అందుకే మౌలిక వసతులు ఏర్పాటు అభివృద్ధి పనులు ప్రారంభించటం జరిగిందన్నారు. ప్రస్తుతం స్టేడియంలో 30 రూమ్‌లు వుండగా, మరో 50 నుంచి 70 రూములు వచ్చే విధంగా స్టేడియాన్ని తయారు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. రాబోయే ఏపీఎల్ మ్యాచ్‌లు వైజాగ్, మంగళగిరి, మూలపాడు, కడపలో నిర్వహించేందుకు స్టేడియాలను తయారు చేస్తున్నట్లు వివరించారు.

**రూరల్ టాలెంట్ సెర్చ్**

రాష్ట్రంలో రూరల్ ప్రాంతంలో వున్న ప్రతిభ గల క్రికెటర్స్ వెలుగులోకి తీసుకువచ్చేందుకు 82 రూరల్ నియోజకవర్గాల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక క్యాంప్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంపిక చేసిన 82 నియోజకవర్గాల్లో ఈ క్యాంప్ నిర్వహించి బ్యాటర్స్, బౌలింగ్, ఫీల్డర్స్ ను ఎంపిక చేయటం జరుగుతోందన్నారు. ఈ క్యాంప్ లో ఎంపికైన వారికి సమ్మర్ లో 3 నెలల పాటు కోచింగ్ ఇవ్వనున్నట్లు చెప్పారు.. రూరల్ ప్రాంతాల్లో వున్న ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నామని, రూరల్ అండ్ క్లీన్ క్రికెట్ పై దృష్టి పెట్టినట్లు తెలిపారు. క్రికెట్ తో పాటు ఇతర క్రీడలకు కూడా ఏసీఏ మద్దుతగా నిలుస్తుందన్నారు. అలాగే ప్రకృతి విపత్తు సమయాల్లో ప్రజలకు అండగా నిలబడుతోందని, విజయవాడ వరదల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ కింద కోటీ రూపాయాలు ఇవ్వటం జరిగిందన్నారు. అలాగే ఇంటర్నేషనల్ మ్యాచ్ లో బాగా రాణించిన ఆంధ్ర క్రికెటర్లు నితీష్ రెడ్డి, శ్రీ చరణి లకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించినట్లు తెలిపారు. ఇండియా వుమెన్స్ బ్లైండ్ క్రికెట్ టీమ్ కి రూ.15 లక్షలు అందించామన్నారు. స్పోర్ట్స్ సిటీలోనే క్రికెట్ స్టేడియం వుండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన...ఆ విధంగా అమరావతి సెకండ్ ఫేజ్ లో స్పోర్ట్స్ సీటి కి స్థలం కేటాయింపు జరుగుతుందని, మూడేళ్లలో స్టేడియం నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. అనంతరం ఏసీఏ సెక్రటరీ సానా సతీష్ మాట్లాడుతూ ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో ఏడాదిన్నర కాలంలో క్రికెట్ లో నూతన ఒరవడి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్రికెట్ ప్లేయర్స్ ను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో విదేశీ కోచ్ గ్యారీ స్టీడ్ ను నియమించటం జరిగిందన్నారు. ఇండియా లో మొదటిసారిగా ఏసీఏ మాత్రమే విదేశీ కోచ్ తో క్రికెట్ ప్లేయర్స్ శిక్షణ ఇప్పిస్తుందన్నారు.అలాగే మాజీ మహిళ క్రికెట్ కెప్టెన్ మిథాలి రాజ్ ఉమెన్ టీమ్ మెంటర్ గా నియమించటం జరిగిందని, వీళ్లు వచ్చిన తర్వాత ఈ ఏడాదిలో వుమెన్, మెన్స్ క్రికెట్ లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. రంజీ ట్రోఫీలో ఆడిన అన్ని మ్యాచ్ లో ముందు వున్నట్లు తెలిపారు. ఇది హైయెస్ట్ సక్సెస్ రేట్...ముస్తాక్ అలీలో నెంబర్ త్రీ పోజిషన్ లో వుండగా, అండర్ 19 నాకౌట్, వుమెన్స్ అండర్ 19 ఫైనల్స్ కి వెళ్ళినట్లు చెప్పారు. రాజకీయ ఒత్తిళ్లు ఎన్ని వున్నా.. పారదర్శకత్వంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. అండర్ 14 విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా టాలెంట్ హంట్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అండర్ 14 సెలక్షన్స్ లో సెలెక్ట్ కానీ క్రికెట్ ప్లేయర్స్ కు, రూరల్ ప్రాంతాల్లో ప్రతిభ గల వాళ్లను గుర్తించి అవకాశం కల్పించేందుకు ఈ హంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ప్రైవేటు ఉత్సవ కమిటీపై చర్యలకు శ్రీకారం

**స్పందించిన దేవదాయ పోలీస్ శాఖ అధికారులు**

**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసిన విషయం విధితమే. దేవాదయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ అమ్మవారి రంగుల మహోత్సవాన్ని నిర్వహించవలసి ఉన్నప్పటికీ మరి కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు కలిసి అమ్మవారి రంగుల మహోత్సవాన్ని నిర్వహించేందుకు కమిటీగా ఏర్పడి భక్తుల నుండి వచ్చే లక్షల రూపాయల విరాళాలను ప్రక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపణతో వచ్చిన ఫిర్యాదు మేరకు అలాగే నేటి దినపత్రిక సూర్య ప్రైవేట్ వర్సెస్ ప్రభుత్వం ఉత్సవ కమిటీ మధ్య వార్ అదే కథనానికి స్పందించిన దేవదాయ పోలీస్ శాఖ అధికారులు ప్రైవేటు ఉత్సవ కమిటీపై చర్యలకు శ్రీకారం చుట్టినట్లు సమాచారం. మంగళవారం శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామివారు పెనుగంచిప్రోలు నుండి జగ్గయ్యపేట రంగుల మండపం దగ్గరకు చేరుకోగా ప్రైవేటు ఉత్సవ కమిటీ వారు ఆ ప్రదేశంలో హల్చల్ చేయడంతో వెంటనే స్పందించిన ఆలయ కార్యనిర్వహణాధికారి మహేశ్వర్ రెడ్డి ఆదేశాలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారులు ప్రైవేటు ఉత్సవ కమిటీ వ్యక్తులను ఆ ప్రాంతం నుంచి బయటికి పంపించడం జరిగింది. అలాగే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. నకిలీ ఉత్సవ కమిటీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని అలాగే భక్తుల నుండి వచ్చే విరాళాలు అమ్మవారికి చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ఆవకాయ్ ఉత్సవాల్లో పర్యాటకులకే పెద్దపీట..

(మొదటిపేజీ తరువాయి)

సీపీ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కలెక్టర్ లక్ష్మీశ.. సీపీ ఎస్వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్, టీమ్‌వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్ తదితరులతో కలిసి ఆవకాయ్ అమరావతోత్సవానికి సంబంధించి సమన్వయ శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో కార్యక్రమాల విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత ఉత్సవాల నిర్వహణలో విశేష అనుభవమున్న టీమ్‌వర్క్స్ సంస్థ భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అవకాయ్ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పున్నమిఘాట్‌తో పాటు భవానీ ద్వీపంలో సినిమా, సంస్కృతి, సాహిత్యాలకు సంబంధించి వినూత్న కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకొని 20 సెక్టార్లకు సంబంధించి ఒక్కో సెక్టార్‌కు జిల్లా అధికారితో పాటు రెవెన్యూ, పోలీస్, వీఎంసీలకు చెందిన అధికారులు, సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేశామని.. ఎక్కడా ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిబద్ధతతో విధులు నిర్వర్తించి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖలతో పాటు ఎస్డీఆర్ఎఫ్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉత్సవాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని.. వేదికల వద్ద కూడా స్పాట్ రిజిస్ట్రేషన్‌కు వీలుకల్పించినట్లు తెలిపారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం వంటి కనీస




సౌకర్యాల కల్పనతో పాటు పర్యాటకుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.

**సాంకేతికత సహాయంతో: సీపీ రాజశేఖరబాబు**

ఆధునిక సాంకేతికత సహాయంతో ఇప్పటికే దసరా ఉత్సవాలతో పాటు భవానీ దీక్షల విరమణ వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని.. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆవకాయ్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేశామని సీపీ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. సీసీటీవీలు, డ్రోన్లు, కమాండ్ కంట్రోల్ రూమ్ సేవలను ఉపయోగించుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలు పర్యాటకులు మధురానుభూతులను సొంతం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ భవానీ ద్వీపంలో ఉత్సవాల నిర్వహణకు తొమ్మిది బోట్లు, నాలుగు జెట్టీలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ప్రణాళికాయుత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా టూరిజం అధికారి ఎ.శిల్ప, ఏడీసీ డా. డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎయిర్ బీఎన్బీ ఎక్స్పీరియన్స్ లెడ్ ట్రావెల్ ఇన్సైట్స్' నివేదిక వెల్లడి

# సంగీతం, జెన్ జీ యాత్రా సంస్కృతిపై నివేదిక

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతీయ యువత తమ యాత్రా ఎంపికలను రూపొందించుకునే అత్యంత శక్తివంతమైన మార్గాల్లో నిశ్శబ్దంగా, సంగీతం ఒకటిగా మారిందని. ఎయిర్ బిఎన్ బి యొక్క నూతన 'ఎక్స్పీరియన్స్ -లెడ్ ట్రావెల్ ఇన్సైట్స్' నివేదిక వెల్లడించింది. ఈ మేరకు ప్రముఖ ఆతిథ్యరంగ ఆన్ లైన్ మార్కెటింగ్ సంస్థ ఎయిర్ బీఎన్బీ ఆధ్వర్యంలో సంగీతం, యాత్రలు, ప్రదేశాలు అనే అంశాలపై తాజాగా నిర్వహించిన సర్వే వివరాలను నివేదికను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎయిర్ బిఎన్ బి యొక్క రీజినల్ విభాగ హెడ్ అమన్ప్రీత్ సింగ్ బజాజ్ మాట్లాడుతూ ఎయిర్ బీఎన్బీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎక్స్పీరియన్స్ లెడ్ ట్రావెల్ ఇన్సైట్స్' నివేదిక ప్రకారం జెన్ జి ప్రత్యక్ష కచేరీలు, ఉత్సవాల చుట్టూ ప్రయాణాలను ఎక్కువగా ప్రణాళిక చేస్తున్నారన్నారు. కొత్త నగరాలను కనుగొనడానికి,తమ బసలను విస్తరించడానికి, ప్రధాన కార్యక్రమానికి మించి స్థానిక పొరుగు ప్రాంతాలను అన్వేషించడానికి సమయాన్ని వెచ్చిస్తున్నారని ఈ నివేదిక వెల్లడించిందన్నారు. ఈ తరవు, ప్రయాణ నిర్ణయాలు క్యాలెండర్ల ద్వారా తక్కువగా, సంస్కృతి ద్వారా ఎక్కువగా చేయబడుతున్నాయన్నారు. ప్రత్యక్ష కార్యక్రమాలు, ఐఆర్ఎల్ అనుభవాలు వారు ఎక్కడికి వెళతారు, ఎవరితో ప్రయాణిస్తారు, గమ్యస్థానంతో ఎంత లోతుగా నిమగ్నమవుతారు అనే దానిపై ప్రభావం చూపుతాయన్నారు. భారతదేశపు యువత ప్రయాణించే విధానాన్ని సంగీతం నిర్వచిస్తోందని చెప్పారు. జెన్ జిలో 62 శాతం మంది సంగీత కచేరీలు, సంగీత ఉత్సవాల చుట్టూ ప్రయాణాలను ప్రణాళిక చేస్తోన్నారన్నారు. కాలానుగుణత, సెలవులు లేదా సుదీర్ఘ వారాంతాలు వంటి వాటి చేత నడుప బడే సాంప్రదాయ ప్రయాణ విధానాల మాదిరిగా కాకుండా, యువ ప్రయాణికులు అనుభవాలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కొత్త గమ్యస్థానాన్ని అన్వేషించే అవకాశం, జీవితంలో ఒకసారి మాత్రమే అనే రీతిలో సాంస్కృతిక క్షణంలో భాగం కావడం వల్ల కలిగే ఉత్సాహం వంటివి వారి వారి ప్రధాన ప్రేరణలుగా కనిపిస్తున్నాయని, యువ భారతీయులకు ప్రయాణంలో సంగీతం ఎంత కీలకమో చెప్పడానికి ఇది ఒక స్పష్టమైన సూచన అన్నారు: తమకు ఇష్టమైన కళాకారుల ప్రత్యక్ష ప్రదర్శనను చూడటానికి వారు అక్షరాలా మహాసముద్రాలను దాటడానికి కూడా సిద్ధంగా ఉన్నారని, 40 శాతం కంటే ఎక్కువ మంది ఒక ఈవెంట్ కోసం అంతర్జాతీయంగా ప్రయాణించడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

53 శాతం మంది స్థానిక కేఫ్లు, నైట్ లైఫ్, సాంస్కృతిక ప్రదేశాలు, గిగ్లు, పొరుగు ప్రాంతాలలో తమ ప్రయాణ సమయాన్ని, డబ్బును ఖర్చు చేస్తూ, స్థానిక వ్యాపారాలు, సంఘాలకు మద్దతు ఇస్తున్నారన్నారు. వీరందరికీ ఎయిర్ బిఎన్ బి అందించే వాటికి సరిగ్గా సరిపోయే చిరస్మరణీయమైన భాగస్వామ్య అనుభవాలను సృష్టించడానికి అనుమతించే బసల కోసం పెరుగుతున్న డిమాండ్ను పెంచుతోందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పలుచోట్ల పర్యటించే ప్రయాణికుల యొక్క అవసరాలు నిరంతరం తెలుసుకొని ఎయిర్ బిఎన్ బి వారికి కావలసినటువంటి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.

## దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ సహకార సంఘాల ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

### సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్ నేతలు, కేడీసీసీ అధికారులు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** సహకార సంఘాల ఉద్యోగులు తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యమబాట పట్టారు. గత కొన్నిరోజులుగా వివిధ రూపాల్లో నిరసన తెలియచేస్తున్న వారు సోమవారం నుంచి సమ్మె చేపట్టారు. ఈ క్రమంలో చల్లపల్లి కేడీసీసీ బ్యాంకు వద్ద రిలే నిరాహార దీక్షలను మంగళవారం ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉద్యోగులు దీక్షలో కూర్చుని తమ డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా ప్రభుత్వానికి తమ నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగసంఘ నేతలు మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న వేతన సవరణలు చేసి అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలనీ, గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి గ్రాట్యుటీ చెల్లించాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల వలె పదవీవిరమణ వయస్సు 62 సంవత్సరాలు అమలుపరచాలనీ, 2019 తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ, ఉద్యోగుల జీతభత్యాలను డీఎల్ఎస్ఎఫ్ ద్వారా నిరవధికంగా చెల్లించాలనీ తదితర డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిలేదీక్షల్లో సహకార సంఘాల ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్ర రవికుమార్, జిల్లా అధ్యక్షులు తోట కృష్ణారావు, సీఈవోలు ఎస్.ఎస్.చక్రపాణి, కోరుకొండ శ్రీనివాసరావు, ఎల్. రమేష్, కంఠంనేని నాగేశ్వరరావు, పుట్టి వెంకటేష్బాబు, పి.సోమేశ్వరరావు, వేముల నాగమణి తదితరులు పాల్గొన్నారు. సహకార ఉద్యోగుల దీక్షకు కేడీసీసీ బ్యాంకు చీఫ్ మేనేజర్ వై.నాగరాజకుమారి, మేనేజర్ సత్యనారాయణ, సూపర్వైజర్ వినయ్కుమార్లు మద్దతు పలికారు.


**కాంగ్రెస్ పార్టీనేతల మద్దతు**

దీక్షలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మీర్ రిజ్వాన్ మద్దతు పలికారు. సహకార ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు మద్దతుగా దీక్షలో కూర్చున్నారు. రిజ్వాన్తోపాటు కొండేటి భాస్కరరావు, జగ్గవరపు బాబూరావు పాల్గొన్నారు.

## ఎల్బీఆర్సీఈలో దివంగత గోగులమూడి సత్యనారాయణ రెడ్డి, కుడుములు తిమ్మారెడ్డి స్మారకార్థం శిలాఫలక ఆవిష్కరణ



**మైలవరం, మేజర్ న్యూస్ :** లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎల్బీఆర్సీఈ) యాజమాన్యం ఆధ్వర్యంలో, కళాశాల అభివృద్ధికి ఎనలేని సేవలందించిన మాజీ సెక్రటరీ & కరస్పాండెంట్ అయిన దివంగత గోగులమూడి సత్యనారాయణ రెడ్డి, మాజీ డైరెక్టర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అయిన దివంగత కుడుములు తిమ్మారెడ్డి వారి స్మారకార్థంగా శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో యాజమాన్య సభ్యులు, ప్రముఖ అతిథులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, శ్రేయోభిలాషులు విశేషంగా పాల్గొన్నారు. శిలా ఫలకాలను డా. లకిరెడ్డి హనిమి రెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ ఎల్బీఆర్సీటీ,, లకిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, కోఫౌండర్, వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇరు దివంగత నాయకులు ఎల్బీఆర్సీఈ అభివృద్ధికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ, వారి కుటుంబ సభ్యులను ఆహ్వానించి ఘనంగా సత్కరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దివంగత గోగులమూడి సత్యనారాయణ రెడ్డి సేవలను స్మరిస్తూ వక్తలు ప్రసంగించారు. కళాశాల అభ్యున్నతికి ఆయన చేసిన అహర్నిశల కృషిని, అలాగే గోగులమూడి కుటుంబంతో లకిరెడ్డి కుటుంబానికి ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రైతు బిడ్డగా, స్నేహశీలిగా, నిరంతర కృషీవలుడిగా, అలుపెరుగని శ్రామికుడిగా, కర్మయోగిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా మైలవరం గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ హై స్కూల్, అలాగే ఇండోర్ స్టేడియం నిర్మాణాల్లో ఆయన చేసిన సేవలు అనితర సాధ్యమని తెలిపారు. లకిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, దివంగత కుడుములు తిమ్మారెడ్డి కళాశాల పరిపాలన, ఎలక్ట్రికల్, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో చురుకుగా పాల్గొని ఎల్బీఆర్సీఈ అభ్యున్నతికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయనను ఎల్లప్పుడూ ఎల్బీఆర్సీఈ ఐరన్మ్యాన్గా గుర్తుంచుకుంటామని భావోద్వేగంతో తెలిపారు. యాజమాన్య సభ్యులు మాట్లాడుతూ, ఈ శిలాఫలకాలు దివంగతుల సేవలకు చిరస్థాయి గుర్తులుగా నిలిచి, భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. అధ్యాపకులు, సిబ్బంది తమ అనుభవాలను పంచుకుంటూ, ఇరు నాయకుల మార్గదర్శకత్వం, అంకితభావాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్జీ. శ్రీనివాస రెడ్డి, లకిరెడ్డి సిద్ధార్థ్, గోగులమూడి సాంబశివారెడ్డి, డాక్టర్ కుడుముల విక్రమ్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, లకిరెడ్డి విజయలక్ష్మీ, కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, అలాగే వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



### అధునాతన పనితీరు, ఏఐ ఉత్పాదకతతో 'గెలాక్సీ బుక్ 6' సిరీస్

**విజయవాడ మేజర్ న్యూస్ :** శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సిఈఎస్ 2026 వేదికగా గెలాక్సీ బుక్ 6 అల్ట్రా, గెలాక్సీ బుక్ 6 ప్రో, గెలాక్సీ బుక్ 6లను విడుదల చేసింది. ఇప్పటివరకు వచ్చిన గెలాక్సీ బుక్ సిరీస్లో ఇవే అత్యంత అధునాతనమైనవి. పరిపూర్ణంగా సమతుల్యం చేసిన సన్నని డిజైన్లో, ఏఐ ఆధారిత ఉత్పాదకతను పెంచే శక్తివంతమైన పనితీరును ఇవి అందిస్తాయి. "నిజమైన ఆవిష్కరణ అనేది ప్రాథమిక అంశాలను సరిగ్గా పొందడంతోనే ప్రారంభమవుతుందని శాంసంగ్లో మేము నమ్ముతాము" అని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ మొబైల్ ఎక్స్పీరియన్స్ బిజినెస్ ప్రెసిడెంట్ అండ్ సీఓఓ, ఆర్ అండ్ డి ఆఫీస్ హెడ్ వోన్-జూన్ చోయ్ అన్నారు. గెలాక్సీ బుక్ 6 అల్ట్రా, గెలాక్సీ బుక్ 6 ప్రో. గెలాక్సీ బుక్ 6... గ్రే లేదా సిల్వర్ రంగులలో ఎంపిక చేసిన మార్కెట్లలో జనవరి 2026 చివరి నుండి అందుబాటులో ఉంటాయి.

### శామ్సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ద్వారా 450 మందికి ఏఐ, కోడింగ్ సర్టిఫికేషన్

**విజయవాడ మేజర్ న్యూస్ :** శామ్సంగ్, భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, తన ఫ్లాగ్షిప్ స్కిల్లింగ్ కార్యక్రమమైన శామ్సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ద్వారా హైదరాబాద్లోని ఎన్ఎస్ఐసీ టెక్నికల్ సర్వీస్ సెంటర్ వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కోడింగ్, ప్రోగ్రామింగ్ విభాగాల్లో 450 మంది విద్యార్థులకు ధృవీకరణ అందించింది. ఈ కార్యక్రమం ద్వారా యువతను భవిష్యత్తుకు సిద్ధం చేయాలనే శామ్సంగ్ నిబద్ధతను సంస్థ మరింత బలపరుస్తోంది. శామ్సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ శామ్సంగ్ గ్లోబల్ స్కిల్లింగ్ కార్యక్రమం.. నిర్మాణాత్మక శిక్షణ, హ్యాండ్స్-ఆన్ లెర్నింగ్, ప్రాజెక్ట్-ఆధారిత ఫలితాల ద్వారా యువతను పరిశ్రమకు అనుగుణమైన ఆధునిక సాంకేతికనైపుణ్యాలతో సన్నద్ధం చేస్తుంది. ఈ కార్యక్రమం డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో యువత ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతో రూపొందించబడింది.

### బరువు నియంత్రణలో కాలిఫోర్నియా బాదం కీలక పాత్ర

**విజయవాడ మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం ప్రారంభం కాగానే, ఆరోగ్య లక్ష్యాలు ప్రధానాంశంగా మారతాయి. వీటిలో 'బరువు నియంత్రణ' తరచుగా తీర్మానాల జాబితాలో అగ్రస్థానంలో ఉంటుంది. ప్రజలు తమ దినచర్యలను సరిచేసుకుని, ఫిట్గా, మరింత శక్తివంతంగా ఉండటానికి సుస్థిర మార్గాలను వెతుకుతున్నారు. ఈ క్రమంలో, అవగాహనతో కూడిన ఆహారపు అలవాట్లు, సమతుల్య పోషణ కొత్త ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయి. ఈ మార్పును ప్రతిబింబిస్తూ, ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా సహకారంతో 'యూగవ్' నిర్వహించిన తాజా సర్వే, భారతీయ వినియోగదారులు ఆరోగ్యకరమైన ఎంపికల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని వెల్లడించింది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం నుండి, రోజువారీ శ్రేయస్సుకు మద్దతు ఇచ్చే పోషక సాంద్రత కలిగిన ఆహారాలను ఎంచుకోవడం వరకు ఈ మార్పు కనిపిస్తోంది. వీటిలో, కాలిఫోర్నియా బాదం ప్రజల ఉదయం పూట దినచర్యల్లో, అల్పాహార అలవాట్లలో ప్రముఖంగా నిలుస్తోంది. ఇవి ఎక్కువసేపు ఆకలి వేయకుండా చూస్తాయని, అనవసరమైన చిరుతిళ్లపై కోరికను అదుపులో ఉంచుతాయని, రోజంతా నిరంతర శక్తిని అందిస్తాయని చాలామంది భావిస్తున్నారు. డ్రై ఫ్రూట్ వినియోగదారులలో, ఏకంగా 86 శాతం మంది బాదంను ఎంచుకోవడం వాటి విస్తృత ప్రజాదరణను బలపరుస్తోంది.

### పేకాట రాయుళ్లను అదుపులోకి ఎస్పై ప్రతాపరెడ్డి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాపవినాశనం గ్రామంలో పేకాట రాయుళ్లపై ఘంటసాల ప్రతాపరెడ్డి మంగళవారం మెరుపు దాడి నిర్వహించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 9 ద్విచక్ర వాహనాలు రూ 8, 750/- రూపాయలు నగదు ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. మండలంలో జూదం, పేకాట, కోడిపందాలు, చిత్తుల ఆటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల ప్రజలకు సూచించారు వారితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నేటి దినపత్రిక సూర్య కథనంకి స్పందించిన పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సర్పంచ్...





**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి మంచినీటితో శుభ్రం చేయించిన పంచాయతీ కార్యదర్శి అజేంద్ర, గ్రామ పంచాయతీ సర్పంచ్ బట్టా చిన్నబ్బాయి.. విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి మందు బాబులు తాగిన మందు సీసాలను నేటి దినపత్రిక సూర్య కదనానికి స్పందించిన సర్పంచ్ బట్టా చిన్నబ్బాయి, పంచాయితీ కార్యదర్శి అజేంద్ర, పంచాయితీ సిబ్బందినీ మంచినీటితో శుభ్రం చేపించారు. పంచాయతీ కార్యదర్శి అజేంద్ర మాట్లాడుతూ ప్రతిరోజూ గాంధీజీ విగ్రహం వద్ద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పంచాయితీ సిబ్బందినీ పంపిస్తానని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని హెచ్చరిస్తూ మరొకసారి ఇలాంటి కార్యకలాపాలు మరల జరగకుండా చూస్తానని,స్వాతంత్ర సమరయోధులు విగ్రహాల వద్ద జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షిస్తామని, వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పంచాయతీ కార్యదర్శి అజేంద్ర తెలియజేశారు.సర్పంచ్ చిన్నబ్బాయి మాట్లాడుతూ గ్రామంలో గాంధీజీ విగ్రహానికి అగౌరవపరిచిన వ్యక్తులను క్షమించేది లేదని అలాగే విగ్రహాలు కనిపించకుండా బ్యానర్లు కట్టకూడదని కూడా కట్టిన వారిని హెచ్చరిస్తూ మరొకసారి ఇలాంటి పొరపాటు జరగకుండా చూసుకుంటామని చెప్పారు.

## ఘంటసాల సహకార సంఘాల ఉద్యోగుల నిరసన



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఘంటసాల మండలం లోని సహకార సంఘాల ఉద్యోగులు ఘంటసాల కెడిసిసి బ్యాంకు బయట నిరసన కార్యక్రమం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించారు. పిఎసిఎస్ సంఘాల ఉద్యోగులు మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతున్నట్లు చెప్పారు. జీవో నెం.36ను వెంటనే అమలు చేయాలని, 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఆరోగ్య భీమా కల్పించాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, డిఎల్ఎస్ఎఫ్ ద్వారా నిరవధికంగా జీతభత్యాలు చెల్లించాలని, జీతభత్యాల డ్యూటు పద్దులను రద్దు చేయాలని, సహకార ఉద్యోగులకు గ్రాట్యుటీ చట్టం అమలు చేయాలని, సహకార ఉద్యోగులందరికి 2019, 2024 వేతన సవరణ వెంటనే చేపట్టాలని, తదితర డిమాండ్లు చేశారు. ఈ నిరసనకు ఘంటసాల కెడిసిసి బ్యాంకు ఉద్యోగులు సంఘీభావం తెలిపారు. పిఎసిఎస్ ఉద్యోగులు తుమ్మల ఆదినారాయణ, కె.రామకృష్ణ. కె. నాంచారమ్మ. పి.వేణుగోపాలరావు, ఎం.అర్జునరావు, వెంకట్రావు, కె.శ్రీనివాసరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ పై అవగాహన



**మొవ్వ మేజర్ న్యూస్:** హెల్మెట్ పెట్టుకోండి- ప్రాణాలు కాపాడుకోండి అంటూ కూచిపూడి ఎస్.ఐ పి. శిరీష ద్విచక్ర వాహనదారులకు మంగళ వారం నిడుమోలులో అవగాహన కల్పించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని ఎస్.ఐ శిరీష పలు సూచనలు సూచించారు.

# ఒంటరి వృద్ధునికి నీడనిచ్చిన పీ-4 ప్రోగ్రామ్




### ఇల్లు కట్టి ఇచ్చిన సర్పంచ్ కుమారుడు

### రూ.లక్షా 25వేలు వ్యయంతో రేకుల పైకప్పుతో నూతన పక్కా గృహం నిర్మాణం

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలన ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ-4 ప్రోగ్రామ్ పేదల జీవితాల్లో మార్పు తెస్తోంది. దాతల ఔదార్యాన్ని పేదల చెంతకు చేర్చే నిజమైన వారధిలా నిలుస్తోంది. ఘంటసాల మండలం వేములపల్లి గ్రామం బీసీ కాలనీకి చెందిన బెజవాడ వీరరాఘవులుకు భార్యాపిల్లలు లేరు. ఆయన కొన్నేళ్ళ నుంచి పూరిపాకలో జీవిస్తున్నాడు. వీరరాఘవులు అవసరాన్ని గుర్తించిన గ్రామ సర్పంచ్ సూర్యదేవర వెంకాయమ్మ కుమారుడు సూర్యదేవర సాంబశివరావు వీరరాఘవులు నివసించే పూరి పాక స్థానంలో రూ.లక్షా 25వేలు వ్యయంతో రేకుల పైకప్పుతో నూతన పక్కా గృహం నిర్మించి ఇచ్చారు. సోమవారం ఈ నూతన ఇంటిని బెజవాడ వీరరాఘవులుకు అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు సమక్షంలో సూర్యదేవర సాంబశివరావు అప్పగించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ-4 ప్రోగ్రామ్... గ్రామాల్లో పేదల అవసరాలను దాతలు నేరుగా గుర్తించి వాటిని తీర్చి, సమాజంలో పేదరిక నిర్మూలనకు మార్గదర్శకులుగా నిలిచే వేదికగా నిలుస్తోందన్నారు. ఒంటరి వృద్ధుడు వీరరాఘవులుకు ఇల్లు కట్టి ఇచ్చిన సర్పంచ్ కుమారుడు సూర్యదేవర సాంబశివరావును ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాసిరెడ్డి వెంకట్రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రావులపల్లి సురేష్ కుమార్, ఏపీఓ రాజ్ కుమార్, నాగరాజు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిశ్రమల నెలకొల్పుటకు అడ్డుగా ఉన్న సమస్యలన్నిటిని వేగంగా పరిష్కరించాలి



### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో విరివిగా పరిశ్రమలు నెలకొల్పుటకు అడ్డుగా ఉన్న సమస్యలన్నిటిని వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో పారిశ్రామిక యూనిట్ల పురోగతి, పారిశ్రామికవేత్తల సమస్యల పరిష్కారంపై సమీక్షించారు.గత డిసెంబర్ 30 వ తేదీన పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశంలో అందిన అన్ని సమస్యలపై జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు నెలకొల్పుటలో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించి వేగవంతంగా వాణిజ్యం స్పీడ్ అప్ డూయింగ్ బిజినెస్ జరిగేలా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మంజూరైన 377 పరిశ్రమలను సత్వరమే ఏర్పాటు చేయుటకు 20 మంది జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామన్నారు. వారిలో ఒక్కొక్కరికి 20 మంది పారిశ్రామిక వేత్తలను కేటాయించడం జరిగిందన్నారు.ప్రత్యేక అధికారులు ప్రతి పారిశ్రామికవేత్తను నేరుగా సంప్రదించి వారికి ఎదురవుతున్న సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పరిశ్రమలకు కేటాయించిన భూములకు సంబంధించి సరిహద్దు సమస్యలు లేకుండా యుద్ధ ప్రాతిపదికన కొలతలు కొలిచి సరిహద్దులు నిర్ధారించాలని, ఇందుకోసం అవసరమైన సర్వేయర్లను ఆర్డిఓ కేటాయించాలన్నారు.అలాగే విద్యుత్ సరఫరా, బ్యాంకు రుణాలు తదితర అంశాలపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కే బాబ్జి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్ వెంకటరావు, ఎల్డిఎం రవీంద్రారెడ్డి, ప్రత్యేక అధికారులు, తదితర అధికారులు నేరుగా పాల్గొనగా గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం వర్చువల్ గా పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు లంకిశెట్టి బాలాజి సాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం పెడన నియోజకవర్గాలలో జరిగిన రెండు అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు మంగళవారం లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమం మచిలీపట్నంలో జరిగింది. ఈసందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ పెడన నియోజకవర్గ గూడూరు గ్రామంలో,డిసెంబర్ 15 పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న పల్లి సింహాద్రి ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతి అయినదని, అలాగే బందరు నియోజకవర్గ డిసెంబర్ 30 రాత్రి అమాని కాలనీ కి చెందిన దేవాలయంలో అర్చక వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద బ్రాహ్మణ లైన కందుకుర్తి వెంకటేశ్వర శాస్త్రిమారుతి దంపతుల ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా అగ్నికి ఆహుతి కట్టుబట్టలతో ప్రాణాలు దక్కించుకున్నారని బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం మచిలీపట్నం లంకిశెట్టి కార్యాలయంలో రెండు కుటుంబాలకు నగదు, వంట సామాగ్రి, బట్టలు, నిత్యవసర సరుకులు, దుప్పట్లు, చాపలు, 20వేల రూపాయలు విలువైన వస్తువులను అందజేశారు. ప్రభుత్వాలు మేలుకొని అగ్ని ప్రమాద బాధితుల నష్ట నివారణ కొరకు ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు అంచనాలు రూపొందించి జరిగిన నష్టాన్ని అందించే విధంగా చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వం ఇచ్చే 5,000 వేల రూపాయలు అగ్ని ప్రమాద బాధితులకు ఏమాత్రం సరిపోవటం లేదని బాలాజీ ఆక్షేపించారు. ఈ రెండు కుటుంబాలను మానవతావాదులు స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని లంకిశెట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు వాలిశెట్టి తిరుమలరావు గద్దం రాజు మాట్లాడుతూ ప్రభుత్వపరంగా నూతన ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ పథకం వర్తించేలా అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో 15 వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ,సాఫ్ట్వేర్ ఇంజనీర్ లంకిశెట్టి దీపక్, కూటమి నాయకులు,గడ్డంరాజు,వాలిశెట్టి తిరుమలరావు,ఈడే వెంకటేశ్వరరావు, భరత్, మాదిరెడ్డి అంజిబాబు, ప్రసాద్, మాదిరెడ్డి బాబా లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్ పోర్టుపై బోగస్ ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష పార్టీ






## సీఎం చంద్రబాబు కృషితోనే భోగాపురం ఎయిర్ పోర్ట్ కల సాకారం
## పల్లెల్లో రహదారుల అభివృద్ధికి కృషి
## మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** భోగాపురం ఎయిర్ పోర్టుపై ప్రతిపక్ష పార్టీ బోగస్ ప్రచారం చేస్తున్నదని, సీఎం చంద్రబాబు కృషితోనే భోగాపురం ఎయిర్ పోర్ట్ కల సాకారమైందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో రూ.25 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిమెంట్ రహదారుల నిర్మాణానికి, రూ.36 లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో హెల్త్ సెంటర్ నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ భోగాపురం ఎయిర్ పోర్టు విషయంలో ఎవరికో పుట్టిన బిడ్డ మేమే కారణం, మేమే పెంచాం అనే పరిస్థితులు దాపురించాయన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు పనులను అప్పట్లో సీఎం చంద్రబాబు ప్రారంభించారని అన్నారు. ఎన్నో పత్రికా సమావేశాల్లో అక్కడకు ఎర్రబస్సు వెళ్లదు...అభివృద్ధి లేని ప్రాంతమది అని అప్పట్లో ప్రతిపక్ష నేత విమర్శించాడన్నారు. 40 కిలోమీటర్ల పరిధిలోనే ఎయిర్ పోర్టు ఉంటే ఈ ఎయిర్ పోర్టుకు ఎవరు వస్తారని ఎన్నో హేళనలు చేసి, ఇప్పుడు ఎయిర్పోర్టు కల సాకారం అవుతుంటే అది నేనే చేశాను అంటూ నిస్సిగ్గుగా ప్రతిపక్ష పార్టీ, అతని గ్యాంగ్ చెప్పుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలంతా గమనించాలన్నారు. ఒక్క అవకాశం ఇస్తే దాన్ని సద్వినియోగం పరుచుకున్నాడా, దుర్వినియోగం పరుచుకున్నాడా అనే విషయం ప్రజలు గమనించబట్టే 151 మధ్యలో మధ్యలో 5 పోయిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు నిర్మాణాత్మక పాత్ర పోషించాలన్నారు. అంతే కాకుండా నేనే చెప్పింది జరగాలని కోరుకుంటే మరింత పతనం తప్పదన్నారు. పీపీపీ విధానంలో వైద్య కళాశాలల అభివృద్ధికి చర్యలు చేపడితే కోటి సంతకాలని డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ఇకనైనా హుందాగా వ్యవహరించాలని, నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో అలజడులు సృష్టించి, గొడవలు చేసి, గందరగోళ పరచాలని ప్రయత్నం చేసి చివరకు తను తీసిన గోతిలో తానే పడి జైలులో కూర్చున్న వ్యక్తులకు సూచించారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో హుందాగా వ్యవ హరిద్దామన్నారు. ప్రజల మధ్యన వైషమ్యాలు రెచ్చగొడుతూ దిగజారి రాజకీ యాలకు పాల్పడుతూ తద్వారా తన రాజకీయ పబ్బం గడుపుకుందామంటే ప్రజలకు మంచిది కాదని, నియోజకవర్గ పరిధిలోని ప్రధాన ప్రతిపక్ష నేతకు సూచించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ఇప్పటికి రూ.12.29 కోట్లు మంజూరు చేశామన్నారు. మైలవరం నియోజకవర్గంలో దాదాపుగా 95 శాతానికి పైగా ప్రధాన రహదారుల అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గుంటుపల్లిలో ఎస్సి ఏరియాలో కమ్యూనిటీ ఏర్పాటుకు త్వరలోనే నిధులు కేటాయిస్తామని అన్నారు. కొండపల్లి ప్రధాన సెంటర్లో మెయిన్ రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ అఖిలపక్ష నేతలు అందరూ కొండపల్లి ప్రధాన రోడ్డు అభివృద్ధికి విజ్ఞప్తి చేశారన్నారు.పల్లెపండుగ 2.0తో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల రూపురేఖలు మారుతున్నాయన్నారు. హెల్త్ సెంటర్ నిర్మాణాలతో పేదలకు ఉచిత వైద్యం మరింత చేరువ అవుతుందన్నారు. పనుల్లో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్గో సేవల మాసోత్సవాలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం డిపో నుండి కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాల సందర్భంగా, సిబ్బంది ఉద్యోగులు కార్గో సేవలు విస్తృత ప్రచారమాధ్యమంగా మచిలీపట్నం నగర వీధులలో మంగళవారం రోడ్డు పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్గో ద్వారా 2018 -19 లో సగటున రోజుకి 6000 - 7000 రూపాయల చొప్పున వచ్చే ఆదాయం ప్రస్తుతము 50 వేల నుంచి 60 వేల రూపాయల వరకు పెరిగింది. ప్రజలకు అతి చేరువుగా ఉండటానికి డోర్ డెలివరీ సౌకర్యాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం కోసం 2025 డిసెంబర్ 20వ తేదీ నుండి 2026 జనవరి 19 వరకు డోర్ డెలివరీ మాసోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ



మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజులు పేర్కొన్నారు. ఈ నెల రోజులపాటు ఉద్యోగులందరూ సమిష్టిగా డోర్ డెలివరీ ప్రచారాన్ని ఇంటింటికి నగర నగరానికి తీసుకువెళ్లి మొత్తం మన రాష్ట్రంలో 84 పట్టణాలు, నగరాలు, గ్రామాల్లో ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆర్టీసీకి స్వల్ప ఖర్చుతో 24 గంటల్లోపు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఎలా ఇచ్చిన సరుకుని అలా భద్రంగా అప్పజెప్పేందుకు అన్ని రకాలుగా చర్యలు ఏపడుతున్నామని పెద్దిరాజుల వివరించారు. కావున మచిలీపట్నం నగరవాసులందరూ ఈ కార్గో రవాణా సౌకర్యాన్ని డోర్ డెలివరీరూపంలో వినియోగించుకోగలరని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విశ్రాంతి భవనాన్ని ల్యాబ్ కింద వాడుకోవడం చాలా దారుణం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అధికారులు రోగుల పట్ల విజ్ఞతతో మెలుగుతూ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న విశ్రాంతిభవనాన్ని మరలా ప్రారంభించాలని, కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నేకు బోయిన సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. స్థానిక ఈడేపల్లి లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు సౌకర్యార్థం 10- 12- 2020లో మెగాస్టార్ చిరంజీవి రాజ్యసభ సభ్యుడుగా ఉన్న సమయంలో 20 లక్షల వ్యయంతో ప్రస్తుతం ఉన్న సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో విశ్రాంతి భవనాన్ని నిర్మించడం జరిగింది,ఎంతో మంది చికిత్స కోసం ఆస్పత్రికి చేరుకోగా వారికి సహాయార్థం ఎవరో ఒకరు వస్తారు. వారు ఇబ్బంది పడకుండా ఉండడం కోసం ఆ భవన నిర్మించడం ఆనాడు జరిగింది,రోగి తరఫున వచ్చిన బంధువులు భోజనాలు చేయడానికి విశ్రాంతి తీసుకోవడానికి సౌకర్యార్థం ఆ భవనాన్ని నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. దాన్ని ప్రస్తుతం ల్యాబ్ కింద వాడుకోవడం చాలా దారుణమని,ప్రస్తుతం రోగుల కోసం వచ్చేవాళ్ళు విశ్రాంతి తీసుకోవడానికి ఆ ప్రాంతంలో ఏ విధమైన సౌకర్యాలు లేవు దానివల్ల వచ్చిన రోగుల బంధువులు నానా ఇబ్బందులు పడాల్సి అనే ఆవేదన వ్యక్తం చేశారు. 20 లక్షల వ్యయంతో ఆనాడు మెగాస్టార్ చిరంజీవి ఎంపీ నిధుల్ని వెచ్చించగా నేడు పాలకవర్గం రోగి బంధువుల ఇబ్బందులను పట్టించుకోకుండా చూడడం చాలా దారుణం.రోగితరు బంధువులు విశ్రాంతిభవనం



లేకపోవడం వల్ల ఎక్కడపడితే అక్కడ భోజనాలు చేసి ఆ ప్రాంతాన్ని అంతా ఇబ్బంది గురయ్యాలా చేస్తున్నారు? ఇబ్బందులు పడుతున్నారు,వాళ్ల ఇబ్బందులను,ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ దృష్టిలో ఉంచుకొని ఆ ల్యాబ్ ను ఖాళీ చేయించి రోగుల కు, రోగి బంధువులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఆవిడ పై ఉందని బీసీ సంక్షేమం తరఫున మా అభిప్రాయమని ఆయన అన్నారు.ప్రస్తుతం మన రాష్ట్రానికి డిప్యూటీ సీఎం అయిన పవన్ కళ్యాణ్ దీనిపై దృష్టి సారించాలని నా విజ్ఞప్తి చేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జోగి శివ, భోగి రెడ్డి సుభాని, నిక్కు రాధాకృష్ణ, బెల్లంకొండ రవి, బోయిన సాంబ, ఎం రామరాజు,చేయబోయిన కోటేశ్వరరావు, బోయిన రమేష్, ఎం గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థిని రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



### మహిళా పోలీస్ స్టేషన్ సిఐ వాసా వెంకటేశ్వరరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో ప్రతి విద్యార్థిని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వాసా వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలోని లేడీ యాంప్టిల్ కళాశాలలో మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ, పోలీసు అధికారులు పాల్గొని విద్యార్థినిలకు మహిళా రక్షణ చట్టాలు, బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాల నుంచి ఎలా రక్షించుకోవాలి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై విపులంగా అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని సూచించారు. అలాగే ఆత్మరక్షణకు సంబంధించిన ప్రాథమిక సెల్ఫ్ డిఫెన్స్ పద్ధతులను నేర్చుకోవడం ద్వారా విద్యార్థినిలు తమ భద్రతను మరింత మెరుగుపరుచుకోవచ్చని వివరించారు. ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, మహిళా హెల్ప్‌లైన్ నంబర్లు 181, 112లను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినిలలో చట్టపరమైన అవగాహన పెరిగిందని, తమ భద్రత పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలనే భావన ఏర్పడిందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

## ఘంటసాలపాలెం, కొత్తపల్లిలలో మినుము పంట పరిశీలన



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తల బృందం ఘంటశాల పలెం,కొత్తపల్లి గ్రామాలలో మినుము పంటను శాస్త్రవేత్తలు క్షేత్ర సందర్శన చేశారు. కేవికే సమన్వయ కర్త డా డి సుధా రాణి మినుము సాగులో కాండం గజ్జి తెగులు, యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఈ కాలంలో మినుములో మొక్కలు 20 రోజుల వయస్సు నుండి చనిపోతున్నాయి అని నీటి తడులు ఇచ్చిన తర్వాత మొక్కలు చనిపోవడం ఇంకా ఎక్కువ అవుతుందని, యాజమాన్యం కొరకు మెటలాక్సిల్ + మాంకోజెబ్ మందును 400 గ్రా. ఎకరానికి చొప్పున పిచికారీ రూపంలో కాకుండా నేలను తడిచేలా చూసుకోవాలని తెలిపారు. పొగాకు లద్దె పురుగు యాజమాన్యంకై నొవల్యూరాన్ మందును ఎకరానికి 200 మిలీ చొప్పున పిచికారీ చేసుకోవాలన్నారు. శాస్త్రవేత్తలు రేవతి, మండల వ్యవసాయ అధికారిణి అనూష, వీఏఏ అహ్మద్, రైతులు పాల్గొన్నారు.

## పల్లెల్లో వైద్యసేవలు ఆరోగ్య నిలయాలు... అందుబాటులో



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** పల్లెల్లో ఆరోగ్య నిలయాల నిర్మాణంతో వైద్యసేవలు అందుబాటులోకి తేవడంతో పాటు ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు గ్రామంలో రూ.36లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం (హెల్త్ సెంటర్) నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను సాధించడం, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడమే ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ప్రధాన లక్ష్యమన్నారు. రూ.9.35 కోట్లతో నియోజకవర్గంలో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో భవనం పూర్తి చేయాలని ఆదేశించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి




**మొవ్వ మేజర్ న్యూస్:** సాధారణ ప్రసవాలు జరిగే విధంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సి.హెచ్. రాజేశ్వరి ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, సిబ్బందికి పిలుపునిచ్చారు. ఆశ డే సందర్భంగా మండల కేంద్రమైన మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య పథకాలు, జిల్లా వైద్యాధికారి సూచించిన ఆశా డే ఎజెండాను వివరించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి ప్రతి గర్భిణీ కి సాధారణ ప్రసవం జరిగేటట్లుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పౌష్టిక ఆహారం గురించి, రక్తహీనతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచించారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు అందేటట్లుగా చూడాలని ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు వివరించి దశ దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.ఎన్ డి. శ్రీలక్ష్మి, సూపర్వైజర్ విజయకుమార్, పలువురు ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో పాసుపుస్తకాలు అందజేత



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వింజరంపాడు, సోమవరప్పాడు, మోపర్రు గ్రామాల లో మంగళవారం రెవెన్యూ గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈ గ్రామ సభలలో పాల్గొన్న తహసిల్దార్ బి. శ్రీనునాయక్ మాట్లాడుతూ గతంలో వలే కాకుండా ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. "మీ భూమి – మీ హక్కు" పథకం కింద భూహక్కు పత్రాల స్థానంలో కొత్త పాసుపుస్తకాలు అందిస్తున్నామన్నారు. రీ-సర్వే పూర్తయిన గ్రామాలలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని, పాసుపుస్తకాలు తీసుకునే సమయంలో వేలిముద్ర వేయడం తప్పనిసరి అని తెలిపారు. ఈ గ్రామసభలలో డిప్యూటీ తహసిల్దార్ కొడాలి ఏసుపాదం, ఆర్ఐ శ్రీనివాసరావులతో పాటు ఆయా గ్రామ సర్పంచులు, పలువురు రైతులు పాల్గొన్నారు. మోపర్రు గ్రామంలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ జూపల్లి కమల కుమారి, గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు ఉజ్జినేని అనిల్ కుమార్, నీటి సంఘం అధ్యక్షులు ఉజ్జినేని చంద్రశేఖర్, జూపల్లి రాజేష్, గ్రామ రెవెన్యూ అధికారి ఫణి కుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలి



**మొవ్వ మేజర్ న్యూస్:** 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని కోరుతూ మంగళవారం మండల పరిధిలోని పెద్దారాయుడు తోట గ్రామ కార్యదర్శికి ఆ గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, రైతు సంఘం నాయకులు బత్తిన రామచంద్రరావు వినతిపత్రం అందించారు. గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ కార్మికులు సంతకాలు సేకరించి వికసిత్ భారత్ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, 2005 మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునర్దరించాలని, కేంద్రమే పథకానికి 90% కేటాయించాలని, రెండు పూటల పని విధానం రద్దుచేసి ఒక పూట పని విధానాన్ని కొనసాగించాలని, మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని పంచాయతీ కార్యదర్శికి ఇచ్చిన వినతి పత్రంలో రైతు సంఘం నాయకులు రామచంద్రరావు పలువురు ఉపాధి కూలీలు పేర్కొన్నారు.

## కేబుల్, ఇంటర్నెట్ లేదా ఇతర వైర్లు ప్రమాదకరంగా ఉండే పరిస్థితి కనిపిస్తే, వాటిని వెంటనే తొలగించండి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్న కుమార్ పౌరుల భద్రతను ప్రాధాన్యంగా తీసుకుంటూ, నగర సుందరీకరణలో భాగంగా అవసరం లేని వాడని కేబుల్ ఇంటర్నెట్ లేదా ఇతర వైర్లు ప్రజల భద్రతకు ప్రమాదకరంగా ఉండే పరిస్థితి కనిపిస్తే వెంటనే తొలగించాలని ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ నగర పరిధిలో ఎక్కడైనా వేలాడుతూ ఉన్న కేబుల్, ఇంటర్నెట్ లేదా ఇతర వైర్లు, ప్రజల భద్రతకు ప్రమాదకరంగా ఉండే పరిస్థితి కనిపిస్తే, వాటిని వెంటనే తొలగించి, అందంగా ఉండేలా పునర్నిర్మించుకుంటున్నాం అని అన్నారు. అవసరంలేని, వాడని వైర్లను క్రమబద్ధీకరిస్తున్నాం అని అన్నారు. పౌరులు, కేబుల్ ఆపరేటర్లు అందరూ ఈ విషయాన్ని గమనించి, సమర్థవంతంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నగర సుందరీకరణలో భాగస్వాములు కావాలని కోరారు.

# పురుషోత్తమ కవికి పూర్ణ కుంభ పురస్కారం






**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులోని సత్యసాయి ప్రముఖ ఆధ్యాత్మిక ప్రదేశం లో ఈనెల 3,4,5 తేదీలలో జరగగా.... అందు ప్రధాన వేదిక పైన ఆంధ్ర సారస్వత పరిషత్తు – ఆంధ్ర మేవ జయతే అంటూ నినదిస్తూ తెలుగు వెలుగు జిలుగుల మధ్య సాయంత్రం పూట పూర్ణకుంభ పురస్కారాలు భారతదేశంలోనే ప్రపంచ దేశాలు తెలుగు విశిష్ట కవుల సాహిత్య సాంస్కృతిక పురాణ ఇతిహాసాలలో ఎంతో విశిష్ట కలిగిన వ్యక్తులకు ఇచ్చేటువంటి మహత్తరమైన పూర్ణకుంభ పురస్కారం 18వ శతాబ్దానికి చెందిన ఆంధ్ర నాయక శతక సృష్టికర్త శ్రీకాకుళం ఆంధ్ర మహా విష్ణువుని దశదిశలుగా వ్యాపింపజేసిన తెలుగు సాహిత్య సంపద శతక సృష్టికర్త కాసుల పురుషోత్తమ కవి 2026 న జరిగిన 3 వ ప్రపంచ తెలుగు మహాసభలలో మరణానంతరము పూర్ణకుంభ పురస్కారం వారి వంశస్తులైన ఐదో తరానికి చెందిన ప్రముఖ గుంటూరు మిమిక్రీ కళాకారుడు ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో ఆంధ్ర మహావిష్ణువు దేవాలయంలో కాసుల పురుషోత్తమ కవి విగ్రహాన్ని ప్రతిష్టించిన డా కాసుల కృష్ణంరాజుకు పురస్కారము ప్రధానము చేశారు. ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు చేతుల మీదుగా ఆంధ్ర ప్రదేశ్ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు మానవేంద్రనాథ్ రాయ్, ఆకుల వెంకట శేషసాయి కేంద్ర హిందీ ప్రచారక అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ఎన్టీఆర్ సాంస్కృతిక కళా విభాగాల అధ్యక్షుడు ఎన్టీఆర్ పార్టీ ఆంధ్రప్రదేశ్ కార్యాలయ ఇన్చార్జి టి డి జనార్దన్‌లతో పాటుగా 3 ప్రపంచ తెలుగు మహాసభల కార్యనిర్వాహక అధ్యక్షుడు డా గజల్ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ అధికార భాష కమిషన్ సభ్యులు డా కత్తి వెంకటేశ్వర్లు మధ్య ఈ పురస్కారం ప్రధానం చేశారు. గ్రామ పెద్దల సమక్షంలో కాసుల పురుషోత్తము కవికి ఇవ్వబడిన పురస్కారమును గ్రామ సర్పంచ్ ముప్పినేని రవి ప్రసాద్, మాజీ ఎంపీటీసీ ఆతుకూరి సీతారామరాజు, మాజీ గ్రామ సర్పం చ్ ఆతుకూరి రాజ్యలక్ష్మి వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఈ పురస్కా రమును కాసుల పురుషోత్తమ కవికి సమర్పించగా శ్రీకాకుళం గ్రామస్తులం దరూ డాక్టర్ కాసుల కృష్ణంరాజు ఆశీర్వదించి ఎంతో ఘనంగా కొనియా డారు. ప్రముఖ సాహితీ విధ్వంసులు ఆంధ్రప్రదేశ్ అధికారభాష కమిషన్ రాష్ట్ర సభ్యులు డా కత్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# హిందూ సమాజం సంఘటితం కావాలి...

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చోరగుడి గ్రామంలో గ్రామ సర్పంచ్ కందిమళ్ళ పూర్ణకుమారి అధ్యక్షతన నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో గన్నవరం భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి స్వామితో పాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ ధన్వంతరి ఆచార్య ఇచ్చిన సందేశం సభికులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రాంత కుటుంబ ప్రబోధన్ సంయోజక్ పుట్టా శేషు మాట్లాడుతూ భారతదేశానికి ఆత్మ, ప్రాణం హిందూ ధర్మం, హిందూ సంస్కృతి హిందూ సమాజమని అటువంటి హిందూ సమాజం సంఘటితం కావాల్సిన అవసరం ఉందని, హిందూ సమాజం సంఘటితంగా మెలుగుతూ దేశభక్తి, పితృభక్తి, క్రమశిక్షణ హిందూ సాంప్రదాయం ప్రకారం జీవించే విధంగా ఉండాలని పేర్కొన్నారు. భారత దేశంలో జన్మించిన వారు ఆధ్యాత్మికంగా జీవించవచ్చున్నారు. ఓంకారంలో అధ్యాత్మిక సంపద ఉంటుందని, సనాతన ధర్మం కుల వ్యవస్థను ప్రోత్సహించదన్నారు. దేశానికి ఆత్మ.. హిందూ ధర్మమన్నారు. హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్య పరిచి మన దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలపాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) 1925లో ప్రారంభించినట్లు



తెలిపారు. అనేక సవాళ్లను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చంద్రశేఖర్, సర్పంచ్ కందిమళ్ళ పూర్ణ కుమారి – సుబ్రహ్మణ్యేశ్వరరావు దంపతులు, ఎంపీటీసీ సభ్యులు మద్రి దుర్గారావు దంపతులు, అక్కాపంతుల సత్యప్రసాద్, వర్రె రాఘవరావు, బట్టే వెంకటకృష్ణారావు, తిరుమలశెట్టి కోటేశ్వరరావు, అమ్మిరెడ్డి సత్యనారాయణ, వేద పండితులు, పలువురు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధితో పేదలకు ఆపన్నహస్తం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** అనారోగ్యానికి గురై కష్టాలలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి ఆపన్నహస్తంగా నిలుస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ఎల్.ఓ.సిలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు లబ్దిదారులకు మంగళవారం అందజేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను కూడా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ విజయవాడ రూరల్ మండలపరిధిలో 7 గురికి రూ.3.97 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలోని 5 గురికి రూ.2.36 లక్షలు తాజాగా మంజూరు అయినట్లు స్పష్టం చేశారు. తాజాగా మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు1485 మందికి రూ.12.29 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేసినట్లు వెల్లడించారు. తాజాగా నియోజకవర్గంలో 79 మందికి రూ.87 లక్షల సీఎంఆర్ఎఫ్ మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిలో 38 మందికి రూ.21.20 లక్షలు రీ ఎంబర్స్ మెంట్ చెక్కులు కాగా, 41 మందికి రూ.65.80 లక్షలు ఎల్.ఓ.సీల రూపంలో మంజూరు అయినట్లు వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకుని అందరూ ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఉత్తమ కార్యకర్తగా ప్రశంస పత్రం పొందిన వీరాస్వామిని ఘనంగా సత్కరించి, ప్రత్యేకంగా అభినందించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## రాణా వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఘనంగా దుప్పట్ల పంపిణీ

**నిరాశ్రయులకు అండగా నిలవడం అభినందనీయం - గరికిపాటి శివశంకర్**



**హనుమాన్ జంక్షన్, జనవరి 6, మేజర్ న్యూస్ :** సమాజంలో నిరుపేదలు, నిరాశ్రయులకు అండగా నిలుస్తూ రాణా వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శమని ఏపీ స్టేట్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ కొనియాడారు. మంగళవారం హనుమాన్ జంక్షన్ పరిధిలోని బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామ శివారు కాలువ గట్ల వెంబడి నివాసం ఉంటున్న నిరాశ్రయులకు రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గరికిపాటి శివశంకర్ మాట్లాడుతూ.. చలికాలంలో సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్న నిరుపేదల కష్టాన్ని గుర్తించి, వారికి తక్షణ సాయంగా దుప్పట్లు అందించాలనే రాణా వెల్ఫేర్ సొసైటీ ఆలోచన చాలా గొప్పదన్నారు. ప్రభుత్వ పరంగా ఎన్నో ముఖ్యమైన బాధ్యతలు ఉన్నప్పటికీ, సమాజం పట్ల బాధ్యతతో ఈ సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. అనంతరం రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ మాట్లాడుతూ.. తన తండ్రి స్వర్గీయ సుంకర భాస్కరరావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఈ అన్నదాన, వస్త్రదాన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా తమ తండ్రి స్మృతిలో పేదలకు ఉపయోగపడే పనులు చేయడం సంతోషంగా ఉందన్నారు. తన పిలుపు మేరకు విచ్చేసి నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేసిన గరికిపాటి శివశంకర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గేదెల నాగరాజు, వీరవల్లి జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కే. శ్రీనివాసరావు, జొన్న గణేష్, పలువురు స్థానిక ప్రముఖులు, సొసైటీ ప్రతినిధులు పాల్గొని నిరుపేదలకు తమ వంతు సాయం అందించారు.

# విమానాశ్రయంలో మారిషస్ దేశాధ్యక్షులకు రాష్ట్ర ప్రభుత్వ ఘన వీడ్కోలు



**గన్నవరం, జనవరి 6, మేజర్ న్యూస్ :** మారిషస్ రిపబ్లిక్ దేశ అధ్యక్షులు ధరంబీర్ గోకుల్ జి.సి.ఎస్.కే కి మంగళవారం ఉదయం గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ నెల 3వ తేదీన రాష్ట్రానికి అతిథిగా వచ్చిన మారిషస్ దేశాధ్యక్షులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో మూడు రోజుల పర్యటనను విజయవంతంగా ముగించుకున్నారు. గుంటూరు నుండి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాన్వాయ్‌లో బయలుదేరి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న వారికి కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు విమానాశ్రయంలోని రిజర్వ్ లాంజ్‌లో కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. ఈ సందర్భంగా గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు గన్నవరం విమానాశ్రయానికి చేరుకోగా, రిజర్వ్ లాంజ్‌లో మారిషస్ దేశాధ్యక్షులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. తదుపరి రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కూడా మారిషస్ దేశాధ్యక్షులతో కాసేపు భేటీ అయ్యారు. తిరుపతికి బయలుదేరుతున్న మారిషస్ దేశాధ్యక్షులు, వారి కుటుంబ సభ్యులకు మంత్రి కందుల దుర్గేష్‌తో పాటు జిల్లా అధికార యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు గుర్తుగా రాష్ట్ర మంత్రి మారిషస్ దేశాధ్యక్షులకు జ్ఞాపికను అందజేశారు. జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు నేతృత్వంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయగా, విజయవాడ ట్రాఫిక్ డీసీపీ షరీనా బేగం ప్రముఖుల కాన్వాయ్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గుంటూరు నుండి కాన్వాయ్ ఇన్‌చార్జిగా ఏఆర్ డీఎస్పీ గాంధీ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మారిషస్ దేశ హైకమిషన్ కార్యదర్శి గీతాంజలి, ప్రోటోకాల్ డైరెక్టర్ మోహన్ రావు, విమానాశ్రయం డైరెక్టర్ ఎం.ఎల్.కే. రెడ్డి, టెర్మినల్ ఇన్‌చార్జ్ అంకిత్ జైస్వాల్, సిఎస్ఓ ధర్మేంద్ర, సాంస్కృతిక శాఖ సంచాలకులు ఆర్. మల్లికార్జునరావు, గుడివాడ ఆర్డీఓ జి. బాల సుబ్రమణ్యం, గన్నవరం డీఎస్పీ శ్రీనివాసరావు, మచిలీపట్నం పీటీసీ ఇన్‌చార్జ్ డీఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి గోపాలకృష్ణ, గన్నవరం తహసిల్దారు శివయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.



## సహకార సంఘాల ఉద్యోగులు రిలేదీక్షలు

**గన్నవరం, జనవరి 6, మేజర్ న్యూస్ :** గన్నవరంలోని కేడీసీసీ బ్యాంకు ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. చాలీచాలని వేతనాలతో దశాబ్దాలుగా ఉద్యోగాలు చేస్తూ ఇబ్బందులు పడుతున్నామని కేడీసీసీ బ్యాంకు ఉద్యోగుల రిలే దీక్షకు దిగారు. ఈ సందర్భంగా ఉద్యోగ జేఏసీ నాయకులు మాట్లాడుతూ నిరంతరం రైతుకు సేవ చేసే పనిలో నిమగ్నమై ఉంటామని, మా కష్టాన్ని మా పై అధికారులు గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత వైసిపి ప్రభుత్వంలో కేడీసీసీ బ్యాంకు ఉద్యోగుల వేతనాలు ఇంప్లిమెంటేషన్ జీవో 36 ఇచ్చారని,ఏళ్లు గడుస్తున్న మారిన జీవోను అమలు చేయడం లేదన్నారు.జీవో 36ను వెంటనే అమలు చేస్తూ పెండింగ్ లో ఉన్న జీతాలు ఇవ్వాలన్నారు.2019 తర్వాత ఉద్యోగాలలో చేరిన ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని కే డి సి సి బ్యాంకు ఉద్యోగస్తుల డిమాండ్ చేస్తున్నారు. కేడీసీసీ బ్యాంకు ఉద్యోగస్తుల డిమాండ్స్ ను అమలు చేయని పక్షంలో ఈ రిలే నిరాహార దీక్షలను రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చూస్తామని హెచ్చరించా రు. కార్యక్రమంలో వ్యవసాయ సహకార పరపతి సంఘాల ప్రతినిధులు కొండపల్లి బాలాజీ, గుండపనేని కృష్ణవేణి తోపాటు గన్నవరం, పురుషోత్తపట్నం, కొండపావులూరు, గోపవరపు గూడెం, బిబి గూడెం, వీరప్పనేనిగూడెం, పెద్ద అవుటపల్లి, బుద్ధవరం, వేంపాడు, కేసరపల్లి గ్రామాల పిఎసిఎస్ ఉద్యోగస్తులు ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ పరిధిలో గల సహకార సంఘాల ఉద్యోగులందరూ తమ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం నుండి నిరవధిక రిలే నిరాహార దీక్షలకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా వీరంకిలాకు సెంటర్ లో గల కెడిసిసి బ్యాంక్ బ్రాంచ్ ఎదుట మండల పరిధిలోని సహకార సంఘాల ఉద్యోగులు రిలేనిరాహార దీక్షను చేపట్టారు. తమ పదవి విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని 2019లో విధులలో చేరిన వారికి రెగ్యులర్ చేయాలని పెన్షన్ సదుపాయం కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ విధంగా అధ్యక్షతనను చేపట్టారు. ఈ దీక్షలలో సహకార సంఘాల కార్యదర్శులు తెల్లాకుల సీతారామయ్య (మేడూరు), బొబ్బా వెంకట సుబ్బారావు (అగినపర్రు), కాగిత వెంకటేశ్వరమ్మ (హనుమంతపురం), పువ్వాడ రవి (కపిలేశ్వరపురం), శ్రీనివాసవర్మ (పమిడిముక్కల) తదితరులతో పాటు ఇతర సంఘాల కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## మండల సమాఖ్యల ద్వారా వ్యాపార అభివృద్ధి కార్యక్రమాల పై శిక్షణ కార్యక్రమం

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలంలో నవ్య మండల మహిళా సమైక్యలో 06.012026 మంగళవారం నుండి 08.01.2026 గురువారం వరకు జిల్లాలోని ఎనిమిది మోడల్ మండల సమాఖ్య సిబ్బంది ఎపిఎమ్, సిసి లు, అకౌంటెంట్ లు, నవ్య మండల సమాఖ్య ఈసీ సభ్యులకు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక మీద శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణలో మండల సమాఖ్య లకు రెవెన్యూ మోడల్ పైన మండల సమాఖ్య ద్వారా వ్యాపారం చేయించడానికి, వ్యాపార నియమ నియబంధనలు, పైన వ్యాపార నిర్ణయాల పైన,అప్పులు ఏ విధము గా తీసుకోవలో వాటి తో వ్యాపారాలు ఏ విధంగా చేయాలో వాటికి అవగాహన కల్పించడం జరుగుతుంది. అలాగే మండల సమాఖ్య వ్యాపార లక్ష్యాన్ని ఎలా రూపొందించుకోవాలి వ్యాపార వ్యూహం ఎలా తయారు చేసుకోవాలి? మండల సమాఖ్యలో మూలధన నిర్వహణ ఎలా చేసుకోవాలి అనే వివిధ రకములైన వ్యాపార అభివృద్ధి అంశాల పైన 8 మండల సిబ్బందికి, మండల సమావేశం శిక్షణ మూడు రోజులు ఇవ్వడం జరుగుతుంది. ఇకనుండి మండల సమాఖ్యల ద్వారా వ్యాపారాలు చేయించాలనే ఆలోచనతో ఈ శిక్షణా కార్యక్రమం జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా డిపిఎం సత్యభామ జిల్లా టి ఓ టి ఏ పి ఎం లు సిహెచ్ మహంకాళరావు, శ్రీదేవి గుడ్లవల్లేరు మండల ఎపిఎం ఎం. పాండురంగ ప్రసాద్, సీసీలు అకౌంటెంట్లు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కార్యవర్గ సభ్యులు, వివోఏలు పాల్గొనడం జరిగింది.

## మండలంలో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు




**పామర్రు మేజర్ న్యూస్ :** రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలలో ఎటువంటి కోడిపందాలు పేకాటలు నిర్వహించరాదని పామర్రు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గత ఏడాది కోడిపందాలు నిర్వహించిన ప్రదేశాలలో ఈ మేరకు మంగళవారం బోర్డులను ఏర్పాటు చేశారు. కృష్ణాజిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో గుడివాడ డి.ఎస్.పి, పామర్రు సిఐ ఉత్తర్వులు మేరకు పామర్రు పోలీస్ స్టేషన్ పరిధిలో గతములో కోడి పందాలు నిర్వహించిన బరులయందు ఎటువంటి కోడిపందాలు, పేకాటలు నిర్వహించరాదని బోర్డులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందుకు విరుద్ధముగా చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి పామర్రు మండల డిప్యూటీ తాసిల్దారు, డిప్యూటీ ఎంపీడీవో, పశు సమర్ధక శాఖకు సంబంధించిన అధికారులు పోలీసు సిబ్బంది హాజరయ్యారు.



## చిన్నారుల ఆకలి తీర్చి.. ఆదర్శంగా నిలిచిన 'పరుచూరి వైష్ణవి ఫౌండేషన్'

**హనుమాన్ జంక్షన్, జనవరి 6, మేజర్ న్యూస్ :** నిరంతర సేవయే లక్ష్యంగా హనుమాన్ జంక్షన్‌లో పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ తన సేవా పథాన్ని కొనసాగిస్తోంది. స్థానిక రైతు బజార్ రోడ్డులోని దయాల షద్రక్ మెమోరియల్ ఎం.పి.పి పాఠశాల విద్యార్థులకు మంగళవారం మధ్యాహ్నం భోజన వసతి కల్పించారు. హిందూ ధర్మ పీఠం అన్నదాన సంఘం, సేవాసదనం సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఫౌండేషన్ వ్యవస్థాపక ట్రస్టీ పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ.. 142 వారాలుగా నిరుపేదలకు సేవ చేయడం సంతృప్తిని ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు అట్లూరి రాజశేఖర్, నల్లగంచు రామకృష్ణ, ట్రస్టీ పరుచూరి సుకన్య పాల్గొన్నారు.

## సిబ్బంది సమస్యలు పరిష్కరించండి



**మొవ్వ మేజర్ న్యూస్ :** వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పని చేస్తున్న సీఈవోలు సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన మొవ్వలో గల కేడీసిసి బ్యాంకు బ్రాంచ్ ముందు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న వ్యవసాయ సహకార పరపతి సంఘాల సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జొన్నలగడ్డ. సత్యనారాయణ, ఏనుగు. శ్రీనివాసరావు, పింగళి. వెంకట రమణారావు, వడ్డీ. జగదీష్, రాజేష్, సోమేశ్వరరావు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కూటమిలో ఇది ఒక ముందడుగు



**గూడూరు, మేజర్ న్యూస్ :** వైసిపి ప్రభుత్వ హయాంలో పల్లెలను గ్రామలను పూర్తిగా విస్మరించిందని, కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి ఇది ఒక ముందడుగు అని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పల్లె పండుగ 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ గూడూరు మండలం, లెళ్ళగరువు గ్రామంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 75.00 లక్షల నిధులతో లెళ్ళగరువు గ్రామం నుండి పొట్లపాలెం రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణము,ఆకులమన్నాడు గ్రామంలో 15 వ ఫైనాన్స్ కమిషన్ 36.00 లక్షల నిధులతో విలేజ్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ శంఖుస్థాపన చేయటం గ్రామాల అభివృద్ధికి ఇది ఒక ముందడుగు అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు బలోపేతం కావడం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం పారిశుద్ధ్య అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మకం ఉందని పల్లెల అభివృద్ధే లక్ష్యంగా ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పెడన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ పోతన స్వామి నాయుడు మండల టిడిపి అధ్యక్షుడు గోపి నాగబాబు జనసేన సెంట్రల్ ఆంధ్ర కో- కన్వీనర్ విక్రుతి శ్రీనివాస్ (కొరియర్ శీను ) అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల హక్కుల పరిరక్షణకే ప్రథమ ప్రాధాన్యత

**ఏపీ ఎన్‌జీజీవో సంఘానికి క్యాపిటల్ సిటీ కార్యవర్గమే బలం**

**8 నెలల కాలంలో రూ. 13 వేల కోట్ల ప్రయోజనాలు సాధించాం**

**ఇదే స్ఫూర్తితో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల శ్రేయస్సుకు కృషిచేస్తాం**

**ఏపీ ఎన్‌జీజీవో క్యాపిటల్ సిటీ యూనిట్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక**

**ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్**



**విజయవాడ, జనవరి 06, మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ వేసే ప్రతి అడుగూ ఉద్యోగుల సంక్షేమం వైపేనని.. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఎప్పుడూ ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, సంఘానికి క్యాపిటల్ సిటీ యూనిట్ కార్యవర్గం బలమని, ఉద్యోగుల డిమాండ్‌కు సంబంధించి ప్రభుత్వం నుంచి త్వరలో సానుకూల నిర్ణయాలు వెలువడతాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నట్లు ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యాలయాల (హెచ్‌వోడీ) ఉద్యోగులతో కూడిన క్యాపిటల్ సిటీ యూనిట్ కార్యవర్గ ఎన్నికలు సోమవారం విజయవాడలోని ఏపీ ఎన్జీవో హోమ్‌లో నిర్వహించారు. ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎ.విద్యాసాగర్, డీవీ రమణల నాయకత్వంలో క్యాపిటల్ సిటీ యూనిట్‌కు నామినేషన్ దాఖలు చేసేందుకు ఉద్యోగుల భారీ ర్యాలీతో అలంకార్ కూడలి నుంచి ర్యాలీగా బయలుదేరి ఎన్నికల అధికారి పి.రమేష్‌కు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏపీ ఎన్‌జీజీవో సంఘంలో తాలూకా, జిల్లా కార్యవర్గాల ఎన్నికలు అత్యంత కోలాహలంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక యూనిట్ల ఎన్నికలు పూర్తయ్యాయని.. త్వరలో రాష్ట్ర సంఘానికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాబోతుందన్నారు. ఉద్యోగుల సంక్షేమం ధ్యేయంగా సేవలందిస్తున్న ఏపీ ఎన్‌జీజీవో సంఘం 75 ఏళ్ల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఎన్నో ప్రయోజనాలను ఉద్యోగులు పొందగలిగే అవకాశం కలిగిందన్నారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ వేసే ప్రతి అడుగూ ఉద్యోగుల సంక్షేమం వైపేనని.. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఎప్పుడూ ముందుంటుందని విద్యాసాగర్ స్పష్టం చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎనిమిది నెలల కాలంలో సుమారు రూ. 13 వేల కోట్ల మేర ప్రయోజనాలు సాధించగలిగామని.. వివిధ ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లు 9, 10 షెడ్యూల్ సంస్థల ఉద్యోగుల పదవీ విరమణను 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలన్న ఎన్‌జీజీవో సంఘ డిమాండ్‌కు ఫలితంగానే నేడు ప్రభుత్వం మంత్రుల బృందాన్ని ఏర్పాటుచేసిందని.. త్వరలో వయో పరిమితి పెంచుతూ ఉత్తర్వులు వెలువడే అవకాశముందన్నారు. వీటితో పాటు ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన పీఆర్సీ కమిషన్ ఏర్పాటు, ఐఆర్ ప్రకటన, పెండింగ్ డీఏల మంజూరు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత వంటి డిమాండ్ల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని విద్యాసాగర్ తెలిపారు. ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ మాట్లాడుతూ అసోసియేషన్‌లో క్యాపిటల్ సిటీ యూనిట్ కార్యవర్గానికి ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. సంఘం ద్వారా ఇప్పటికే వివిధ డిమాండ్లకు సంబంధించి అనుకూల ఫలితాలు సాధించామని.. మిగిలిన డిమాండ్ల సాధనకు సంఘం నిరంతరం శ్రమిస్తుందన్నారు. ప్రజాస్వామ్య వాతావరణంలో కార్యవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయని, సంఘ ఐక్యతే విజయాలకు దగ్గర చేస్తుందని పేర్కొన్నారు.



క్యాపిటల్ సిటీ యూనిట్ కార్యవర్గం

ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ క్యాపిటల్ సిటీ యూనిట్‌కు జరిగిన ఎన్నికల్లో19 పోస్టులకుగాను 18 పోస్టులకు ఒక్కో పోస్టుకు ఒక్కో నామినేషన్ దాఖలు కావడం జరిగిందని... అధ్యక్షునిగా సీహెచ్ నాగభూషణం (పరిశ్రమల శాఖ),, సహాధ్యక్షుడిగా వై.మురళీమోహన్ (ఆర్‌డబ్ల్యూఎస్), కార్యదర్శిగా జి.కిశోర్‌బాబు (ఎక్సైజ్), కోశాధికారిగా టి.మహేష్ కుమార్ (పాఠశాల విద్యా శాఖ), ఆర్గనైజింగ్ సెక్రటరీగా సీహెచ్ సుధీర్ (స్టేట్ ఆడిట్), ఉపాధ్యక్షులుగా బి.అశోక్‌బాబు (వర్క్స్ అండ్ అకౌంట్స్), ఎం.సరస్వతి (ఇరిగేషన్), ఆర్.శివారెడ్డి (అగ్రికల్చర్), టి.మునికేశవులు (ఆర్ అండ్ బీ), ఎల్.రజనీష-బాబు (స్టాటిస్టిక్స్), మహిళా ఉపాధ్యక్షురాలిగా వీవీ లలితాంబ (సర్వే అండ్ సెటిల్‌మెంట్), సంయుక్త కార్యదర్శులుగా ఆర్.శ్రీనివాసరావు (సీటీవో), టి.రామకృష్ణ (ట్రెజరీ), డి.దాసు (ఇరిగేషన్), అర్జా నాగరాజు (ఏహెచ్ అకౌంట్స్), ఎం.మాధవీ లత (ఏపీపీఎస్సీ), కె.శ్రీనివాసు (లేబర్ డిపార్టుమెంట్), మహిళా సంయుక్త కార్యదర్శులుగా వై.సులోచన (ఎస్ఎస్‌సీ బోర్డు)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని.. ఒక ఉపాధ్యక్షుని పోస్టుకు ఎవరూ నామినేషన్ వేయలేదని ఎన్నికల అధికారి పి.రమేష్ వెల్లడించారు. సహాయ ఎన్నికల అధికారిగా బి.సతీష్ కుమార్, పర్యవేక్షకులుగా షేక్ నాగూర్ షరీఫ్‌లు వ్యవహరించారు.

# మహిళా ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం

**ప్రత్యేక డిమాండ్ల సాధనకు కృషిచేస్తాం**

**ఎన్‌జీజీవో నేతలు విద్యాసాగర్, బీవీ రమణ**




**విజయవాడ, జనవరి 06, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ఏపీ ఎన్‌జీజీవో సంఘం అడుగులు వేస్తోందని, మహిళలకు సంబంధించిన ప్రత్యేక డిమాండ్ల సాధనకు కృషిచేస్తామని ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర సంఘ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ తెలిపారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం మంగళవారం ఛైర్‌పర్సన్ నిర్మల కుమారి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో మహిళా ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని.. ప్రభుత్వ కార్యాలయాల్లో లక్ష్యాల సాధనకు అంకిత భావంతో పనిచేస్తూ శాఖ ప్రతిష్టను ఇనుమడింపజేయడంలో అధికారులకు మహిళా ఉద్యోగులు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఒకవైపు గృహిణిగా మరోవైపు ఉద్యోగినిగా ద్విపాత్రాభినయాన్ని సమన్వయం చేసుకుంటూ అలుపెరగని సేవలందిస్తున్న మహిళా ఉద్యోగుల సంక్షేమం సంఘ ప్రధాన ధ్యేయమన్నారు. ప్రభుత్వం మహిళా ఉద్యోగుల హక్కుల పట్ల ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరముందన్నారు. మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని ఇందుకు ఇటీవల మహిళా ఉద్యోగులకు సంబంధించి చైల్డ్ కేర్ లీవ్ వినియోగంలో పరిమితుల ఎత్తివేయడం వల్ల సుమారు రెండు లక్షల మందికి పైగా మహిళా ఉద్యోగులు ప్రయోజనం పొందగలిగారని.. దీనికి ఏపీ ఎన్‌జీజీవో కృషి ఫలితమేన్నారు. కార్యాలయాల్లో ప్రత్యేక వసతులు, ఆరోగ్య సేవలు, మహిళా ఉద్యోగుల క్షేమం, సంక్షేమంపట్ల సంఘం ప్రత్యేకంగా దృష్టిసారిస్తుందని పేర్కొన్నారు. ప్రతి శాఖలో మహిళా రక్షణ సెల్స్ ఏర్పాటుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగినుల భద్రతపైనా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కన్వీనర్ మాధవి, కోకన్వీనర్ లలితాంబ, కోశాధికారి శివలీల, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి.జానకి, ఏఐఎస్‌జీఈఎఫ్ ఉమెన్ సబ్ కమిటీ కన్వీనర్ యం.రాజ్యలక్ష్మి, ఎన్ఈసీ మెంబర్ శాంతిశ్రీ, రాష్ట్ర మహిళా విభాగ కోశాధికారి శివలీల, కో-కన్వీనర్ వి.వి. లలితాంబ, కో-చైర్ పర్సన్ కె.గౌరి, వైస్ చైర్ పర్సన్లు కె.నాగలలిత, పి.స్వర్ణలత, వై.పద్మజ, వి.జయలక్ష్మి, జి.హైమావతి పాల్గొన్నారు. అలాగే జాయింట్ కన్వీనర్లు పి.సురేఖ, టి.కుసుమ కుమారి, సి.హెచ్. నాగమల్లేశ్వరి, జి.సుబ్బలక్ష్మి, ఎస్.దివ్య, ఎల్.అర్చన పాల్గొన్నారు.





**మంత్రి ఘనస్వాగతం పలికిన ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో గౌరవ ఆర్ అండ్ బి శాఖ మంత్రి వర్యులు బీసీ జనార్ధనరెడ్డి ఘనంగా స్వాగతం పలికిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), మైలవరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), తదితరులు. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గ అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999